క్లుప్తంగా

నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

కందుకూరు: మండల పరిధి గూడూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులను మండల అధ్యక్షుడు సత్తయ్య ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా సీహెచ్ నర్సింగ్, ఉపాధ్యక్షుడిగా ఏ.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీనివాస్, కోశాధికారిగా జె.కృష్ణ, సలహాదారుగా సీహెచ్ జనార్దన్‌ను నియమించారు.

కర్షకులకు యూరియా కష్టాలు


రైతులకు స్లిప్పులు ఇస్తున్న సిబ్బంది

కందుకూరు: కందుకూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం ఉదయం అక్కడికి 225 బస్తాల యూరియా మాత్రమే వచ్చింది. దీంతో సిబ్బంది.. పోలీసుల సమక్షంలో ఒక్కో రైతుకు తొలుత రెండు బస్తాల చొప్పున స్లిప్పులు ఇచ్చారు. ఆ తరువాత చాలా మంది రైతులు రావడంతో ఒక్క బస్తాకు మాత్రమే ఇచ్చారు. దీంతో కొందరు రైతులు ఉసూరుమన్నారు. ఎక్కువ పొలం ఉన్న వారికి ఒక్క బస్తా దొరకడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని పలువురు వాపోయారు. రైతుల అవసరం మేరకు మరింత యూరియా తెప్పించేందుకు ఆర్డర్ పెట్టామని పీఏసీఎస్ నిర్వాహకులు తెలిపారు.

వర్తక సంఘం కమిటీ ఎన్నిక

కందుకూరు: కందుకూరు టౌన్ వర్తక, వ్యాపార సంఘం నూతన కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్ర అనిల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొండూరు ప్రవీణ్, సామల దయాకర్ రెడ్డి, తల్లోజు భరత్, ఎల్మటి ఇంద్రసేనారెడ్డి, సురసాని భూమిరెడ్డి, సాధ నాగేశ్వర్‌రెడ్డి, సామ ప్రకాశ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, పులి సత్తయ్య, సురసాని లక్ష్మారెడ్డి, టంకరి లక్ష్మారెడ్డి, కాసోజు ప్రశాంత్‌చారి, రాము(మార్వాడీ)లను నియమించారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన


కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కందుకూరు: మండల పరిధి కొత్తూర్‌లో శుక్రవారం తుక్కుగూడకు చెందిన శాలినీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు శాలినీ, దివ్య 30 మందికి వైద్య పరీక్షలు చేశారు. అందులో ముగ్గురికి కాంట్రాక్ట్ ఆపరేషన్ అవసరమని గుర్తించారు.

అరెస్టులను ఖండిస్తున్నాం

కందుకూరు: జీహెచ్ఎంసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయనను అరెస్టు చేసిన పోలీసులు పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి ప్రభుత్వం అనుమతించకుండా అక్రమంగా అరెస్టులు చేయిస్తుందని ఆరోపించారు.తమ పోరాటాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.

ప్రజాపాలనలో అన్ని వర్గాలకు న్యాయం

కందుకూరు: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం దుక్కుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఐ.రాకేష్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి నేదునూరులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాబు, నీరటి నాగరాజు ఆధ్వర్యంలో రెండు చోట్ల హైమాస్ట్ వీధి స్తంభాలను ఏర్పాటు చేసి, పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు. నాయకులు దర్శన్, డి.రాములు, ఎండీ సలావుద్దీన్, మహిపాల్ రెడ్డి, చందురెడ్డి, నీరటి రాంచంద్రన్న, సంజీవరెడ్డి, మహేశ్, లోకేష్ యాదవ్, రాము పాల్గొన్నారు.

పరుచుకున్న నిర్లక్ష్యం

- గుదిబండగా గుర్రపుడెక్క
- పిచికారీతో ప్రయోజనం శూన్యం
- తొలగింపుతోనే శాశ్వత పరిష్కారం


పిచికారీ అనంతరం చందన చెరువులోని గుర్రపుడెక్క

మీర్‌పేట: చెరువులను సుందరీకరిస్తూ.. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా మారుస్తున్నామని పాలుకులు చెబుతున్నారు. కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉందని పలు చెరువులును పరిశీలిస్తే స్పష్టం అవుతోంది. నిర్వహణ లోపంతో నీటిపై పరుచుకున్న గుర్రపుడెక్క, చుట్టూ అపరిశుభ్రత వాతావరణంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు చందన, మంత్రాల చెరువులే నిదర్శనం.

ముంపు ప్రాంతాలకు ప్రమాదం

మీర్‌పేట కార్పొరేషన్ పరిధి చందన, మంత్రాల చెరువుల్లో పరుచుకున్న గుర్రపుడెక్కను చూస్తే అధికార యంత్రాంగం, పాలకుల పాలన ఎలా ఉందో పరిస్థితి అద్దం పడుతోంది. కొంత కాలంగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది.. డ్రోన్‌ల సహాయంతో రసాయనాల పిచికారీ చేయడం వలన గుర్రపుడెక్క ఎండిపోతుందని, ఆ తరువాత మళ్లీ మొలవడం, మరలా పిచికారీ చేయించడం తప్ప శాశ్వత పరిష్కార మార్గం చూప లేకపోతున్నారని పరిసర ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఇలా తాత్కాలికంగా పనులు చేయడం వలన ఉపయోగం లేదని, గుదిబండగా మారి.. ప్రజాధనం వృథా అవుతోందని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుర్రపుడెక్క అంతా నాలాల్లో చేరడంతో పై నుంచి వచ్చిన వరద ముంపు ప్రాంతాలను ముంచెత్తిందని బాధిత ప్రజలు వాపోతున్నారు.

తొలగిస్తేనే మేలు

డ్రోన్‌ల ద్వారా రసాయనాలు పిచికారీ చేయించడం కాకుండా.. యంత్రాలతో గుర్రపుడెక్కను పూర్తిగా తొలగిస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని సమీప కాలనీల వాసులు, వాకర్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో హెచ్ఎండీఏ నుంచి తెప్పించిన యంత్రాల ద్వారా గుర్రపుడెక్కను తొలగించడంతో పాటు ఎప్పటికప్పుడు నిర్వహణ పనులు కూడా చేపట్టేవారని తెలిపారు. కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వలన గుర్రపుడెక్క గుదిబండగా మారిందని, యంత్రాలతో తొలగింపు ప్రక్రియకు యంత్రాంగం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

> **పనులు చేపట్టాం**
>
> ప్రస్తుతం నాలాల్లో గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టాం. డ్రోన్‌ల ద్వారా రసాయనాలు పిచికారీ చేయించడం వలన.. డెక్క మొక్కలు చనిపోయి దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందేందుకు అవకాశం ఉండదు. త్వరలోనే యంత్రాల సహాయంతోనే పూర్తిగా తొలగింపు చర్యలు తీసుకుంటాం.
>
> – ఎస్.నాగేందర్‌రెడ్డి, ఏఎంసీ, మీర్‌పేట కార్పొరేషన్

ఉన్న షాపులు చాలు.. కొత్తవి వద్దు

- మార్వాడీలకు వ్యతిరేకంగా దుకాణాలు బంద్, నిర్వాహకుల నిరసన


ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారులు

కందుకూరు: ఇకపై మార్వాడీలు కొత్తగా దుకాణాలు పెట్టవద్దని, ఉన్నవి చాలని వ్యాపారులు స్పష్టం చేశారు. అంతే కాకుండా ప్రతి శనివారం ఆయా షాపులు మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వ్యాపారులు తీర్మానం చేశారు. తెలంగాణ ఓయూ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం మార్వాడీ గోబ్యాక్ నినాదంతో మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. వర్తక, వ్యాపార సంఘం ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు గుండ్ర అనిల్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, లక్ష్మారెడ్డి, టంకరి రాజు, ప్రశాంత్‌చారి, ఎల్మటి ఇంద్రసేనారెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సత్తయ్య, రాకేష్‌రెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మహేశ్వరం: ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నామని మేనేజర్ లక్ష్మీసుధా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ప్రయాణికులు 99592 26816 నంబర్‌కు ఫోన్ చేసి.. తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

అలుగు పోస్తున్న సూరం చెరువు


రావిర్యాల- సర్దార్‌నగర్ రోడ్డులో వరద నీరు

తుక్కుగూడ: పురపరిధి తుక్కుగూడ సూరం చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నిండు కుండలాగా మారి అలుగు పోస్తోంది. ఈ నీరు బోమ్మల కుంట నిండి, వ్యవసాయ పొలాల మీదుగా రావిర్యాల- సర్దార్‌నగర్ గ్రామాల రోడ్డు నుంచి రావిర్యాల చెరువులోకి చేరుతోంది. నీరు రోడ్డుపై ప్రవహించడంతో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

సూచిక బోర్డుల ఏర్పాటు

చాదర్‌ఘాట్: నిత్యం రద్దీగా ఉండే మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో సూచిక బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెట్ ఎస్‌జీఎస్ నర్సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో 400 దుకాణాలు ఉండగా 10కి పైగా ఉల్లి పాయల షెడ్లు ఉన్నాయన్నారు. దూర ప్రాంతాల నుంచి మార్కెట్‌కు వచ్చే వారికి వాటి వివరాలు తెలియక ఇబ్బంది పడుతు న్నారని, అందుకే బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వ్యవసాయానికి ఉపాధిహామీ ఊతం

- రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీడీఓ శైలజ


కోళ్ల ఫారం ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శైలజ

మహేశ్వరం: వ్యవసాయానికి అనుగుణంగా జాతీయ గ్రామీణా ఉపాధిహామీ పనులను రైతులు, ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శైలజ అన్నారు. శుక్రవారం మండల పరిధి తుమ్మలూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా ఉపాధికూలీ, రైతు నిర్మించిన కోళ్లఫారాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణా ప్రాంత కూలీలకు ఏడాదిలో 100 రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పనుల జాతరలో భాగంగా కమ్యూనిటీ సముదాయాలు, పశువుల కొట్టాలు, కోళ్లు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, చెక్ డ్యాములు, పండ్ల తోటల పెంపకం, కంపోస్టు గుంతలు, మరుగుదొడ్లతో పాటు, పొలాల గట్లపైన చెట్ల పెంపకం.. పలు అభివృద్ధి పనులు చేయవచ్చునని పేర్కొన్నారు. రైతులు, కూలీల అభివృద్ధే లక్ష్యంగా పనుల జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపీఓ రవీందర్‌రెడ్డి, ఉపాధిహామీ ఈసీ అధిత్యరాజ్, సీసీ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి అలివేలు, మహేశ్వరం పంచాయతీ కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు ఉత్సవ కమిటీ ఆహ్వానం


మంత్రులు భట్టి, కోమటిరెడ్డితో కమిటీ సభ్యులు

బడంగ్‌పేట్: చవివి నవరాత్రి ఉత్సవాలకు మంత్రులను బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత ఆధ్వర్యంలో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. ఇందులో మాజీ కార్పొరేటర్లు ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, సమితి అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, నాయకులు అమరేందర్‌రెడ్డి, జైహింద్, జంగయ్య, శశిధర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నరహరిగౌడ్ తదితరులున్నారు.

దుర్గాదేవికి పుష్పాలంకరణ


దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న భక్తులు

మన్సూరాబాద్: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, యాదగిరి, హనుమంతరావు, అజయ్, మురళీ, రమణమూర్తి, అర్చకులు బాల మురళీశర్మ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

డివిజన్ పరిధి విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు.

అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సైదాబాద్: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని సైదాబాద్, ఐఎస్‌సదన డివిజన్ల పరిధిలోని అమ్మవారి దేవాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. సైదాబాద్ మాతామైదాన్‌లో కొలువుదీరిన శ్రీవిజయ దుర్గా మాతను నిర్వాహకులు గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: సబ్ స్టేషన్ పరిధి బోటెక్, నాదర్‌గుల్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు చోట్ల విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నామని ఏఈ రవీందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు బోటెక్ ఫీడర్ పరిధి వైకేఆర్, జయసూర్య పట్నం, సీబీ ఎన్‌క్లేవ్, సరస్వతి ఎన్‌క్లేవ్, సాగర్ ఎన్‌క్లేవ్, అంబేద్కర్ నగర్, మారుతీనగర్, టెంపుల్ టౌన్, చిలుకూరి ఎన్‌క్లేవ్, రఘు హోమ్స్, శ్రీరామ ఎన్‌క్లేవ్, ఆదిబట్ల శివాలయం, నాదర్‌గుల్ గ్రామం, అయోధ్య నగర్, శాంతినగర్, ధరణి ఎన్‌క్లేవ్, గ్రీన్ హోమ్స్, బాలాజీ కాలనీ, నాదర్‌గుల్ ఫీడర్ పరిధి రాఘవేంద్ర హోమ్స్, ట్రెజరర్ ఎన్‌క్లేవ్, వైష్ణవి ఎన్‌క్లేవ్, పీఎంఆర్, కేఎంఆర్‌సీ వ్యవసాయ కనెక్షన్‌లకు సరఫరా నిలిపివేయనున్నామని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పార్వతీపురం, గైరాన్‌కోట, ఎంఎస్‌ఆర్ హోమ్స్, ద్వారకాపురి, మర్రిగూడ, రాగన్నగూడ, కుర్మల్‌గూడ, ఎస్‌పీఆర్ హోమ్స్, ఇంద్రానగర్, జిన్నారం, ఆదిబట్ల మెయిన్‌రోడ్, ఆయుధాల గడ్డ, గ్రీన్ ఫీల్డ్ కాలనీతో పాటు వ్యవసాయ కనెక్షన్‌లకు సరఫరా నిలిచిపోనుందని ఏఈ పేర్కొన్నారు. ఈ అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కె.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పుష్పగార్డెన్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు. 11కేవీ అష్టలక్ష్మి ఫీడర్ కింది కాలనీల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు. 11కేవీ మోహన్‌నగర్ ఫీడర్ కింద ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ అల్కాపురి ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు. 11కేవీ చిత్ర లేఅవుట్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు. 11కేవీ ఆటోనగర్ పారిశ్రామికవాడ, హుడాసాయినగర్, ఫణిగిరికాలనీ ఫీడర్ల కింద మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు. 11కేవీ గ్రీన్‌హిల్స్‌కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు. 11కేవీ నేతాజీనగర్ ఫీడర్ పరిధి కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు. 11కేవీ యాదవనగర్ ఫీడర్ కింది కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉత్సవాల్లో డీజేకు అనుమతి లేదు

- అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
- సీఐ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శైలజ

మహేశ్వరం: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌కు ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వర ఆలయం ప్రాంగణంలో నవరాత్రుల సన్నాహక సమావేశం ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు తగిన వివరాలతో నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కనెక్షన్ కోసం ఆ శాఖ అధికారుల అనుమతితో కనెక్షన్ పొందాలన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజ, విద్యుత్ ఏఈ చక్రపాణి, ఎస్ఐలు పాల్గొన్నారు.

2500 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా తదితరులు

వనస్థలిపురం: స్వాతంత్య్ర దినోత్సవ వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ వనస్థలిపురం, జేసీఐ హైదరాబాద్ ఫీనిక్స్ ఆధ్వర్యంలో శుక్రవారం వనస్థలిపురంలో 2500 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు, యువతలో జాతీయ ఐక్యత, దేశభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తాయన్నారు. నిర్వాహకులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జే.ఎస్.నందకిషోర్ మాట్లాడుతూ యువతలో దేశభక్తిని పెంపొందించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమన్నారు. నాయకులు శ్రీనివాస్, జిట్టా రాజశేఖర్ రెడ్డి, చింతల రవికుమార్, శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, సంజయ్, సతీష్‌గౌడ్, సువిధ, నీరజ్, భాస్కర్, చతుర్వేది, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దళిత వాడలపై చిన్నచూపు తగదు

హస్తినాపురం: దళిత వాడల అభివృద్ధిలో పాలకులు, అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని, ప్రభుత్వం చొరవ తీసుకుని దళిత వాడలను అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని హయత్‌నగర్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి కీసర నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని సాహెబ్‌నగర్ అజ్మాయిగూడ దళితవాడలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) హయత్‌నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమస్యను స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడం లేదన్నారు. సమస్యను పరిష్కరించే వరకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బస్తీవాసులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కందుకూరు: నేదునూరులో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీఓ లావణ్య తదితరులు


కందుకూరు: సాయిరెడ్డిగూడలో జీపీ సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

- మండల ప్రత్యేక అధికారులు, నాయకులు
- గ్రామాల్లో ఘనంగా పనుల జాతర
- అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

కందుకూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అందులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. వాటిని అర్హులు సద్వినియోగం చేసుకొని, ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. పల్లెపల్లెనా పనుల జాతర- 2025ను పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధి గ్రామాల్లో అధికారులు, నాయకులు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. డీఆర్‌డీఓ శ్రీలత, అదనపు డీఆర్‌డీఓ సుభాషిణి, మండల ప్రత్యేకాధికారి సుధారాణి, ఎంపీడీఓ సరిత ఆధ్వర్యంలో ముచ్చర్లలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో నిర్మించిన ఫౌల్ట్రీ షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, వసతులను పరిశీలించారు. గ్రామసభలో పని దినాలు ఎక్కువ చేసిన బండ అంజమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్ అండాలుతో పాటు గ్రామాభివృద్ధికి పాటుపడిని మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఏపీఓ రవీందర్‌రెడ్డి, ఈసీ సుగుణ, ఏపీఎం నరేందర్‌రెడ్డి, టీఏ గోవర్ధన్, సీసీ రాజు, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎఫ్ఏ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేదునూరులో..

ప్రత్యేకాధికారి ఎంపీఓ లావణ్య ఆధ్వర్యంలో రూ.98 వేలతో ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఇంకుడు గుంత నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉపాధిహామీలో వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న ఎగిరిశెట్టి శివయ్యను సన్మానించారు. జీపీ కార్యదర్శి రాజేష్‌గౌడ్, టీఏ రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ శమంత, నాయకులు ఎండీ అఫ్జల్‌బేగ్, సురేష్, వి.బాబు, దర్శన్ పాల్గొన్నారు. సాయిరెడ్డిగూడలో ప్రత్యేకాధికారి రవికుమార్, జీపీ కార్యదర్శి సంతునాయక్ ఆధ్వర్యంలో జీపీ సిబ్బందిని సన్మానించారు. జి.రామకృష్ణ ముదిరాజ్, యాదయ్య పాల్గొన్నారు.

బాచుపల్లిలో..

ప్రత్యేకాధికారి ఖాజాహబీబుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.80 వేలతో నిర్మించిన పశువుల షెడ్‌ను ప్రారంభించారు. రూ.25 వేలతో చేపట్టనున్న కంపోస్టు పిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కృష్ణ, రాములు, వెంకటేశ్, యుగంధర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, విజయ్‌కుమార్, దేవేందర్‌గౌడ్ ఉన్నారు.

ప్రతి చుక్కనూ ఒడిసి పట్టాలి

తుక్కుగూడ: ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. శుక్రవారం పుర కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయని, వర్షపు నీరు భూమిలో ఇంకడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం పనుల జాతర- 2025 చేపట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.2,199 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనందని తెలిపారు. ఈ నిధుల నుంచి పల్లెలు అభివృద్ధి చెంది, ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.